# మనం

## నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం | 23 | అక్టోబర్ | 2026 | పేజీలు 7 | www.manamepaper.com








### రైతులకు ఇబ్బంది లేకుండా

# పత్తి కొనుగోలు చేయాలి

**జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**

**పత్తి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పత్తిని కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ చెప్పారు. గురువారం అయన నల్గొండ జిల్లా ,మునుగోడు సమీపం లోని సల్సార్ బాలాజీ జిన్నింగ్ మిల్లులో ఏర్పాటుచేసిన కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి కొనుగోలు కేంద్రానికి వచ్చిన పత్తి, ఇతర వివరాలను అడిగి తెలుసుకున్నారు.**

నల్లగొండ –అక్టోబర్ 22( మనం (ప్రతినిధి) : సిసిఐ అధికారులు, రైతులు, జిల్లా వ్యవసాయ ,అనుబంధ శాఖల అధికారులతో కలెక్టర్ మాట్లాడారు. ప్రతి అమ్ముకునేందుకు స్లాట్ బుకింగ్ లో ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని చెప్పారు. పత్తి తేమ శాతాన్ని పరిశీలించి ఎంత ఉందని అడిగి తెలుసుకున్నారు. కాగా ప్రస్తుతము ప్రైవేట్ జిన్నింగ్ మిల్లులు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు మించి కొనుగోలు చేస్తున్నారని,

- మిగతా 2లో..

### ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు

# అవగాహన కల్పించాలి

**ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. గురువారం బొమ్మలరామారం మండలం సోలిపేట గ్రామంలోని విజయలక్ష్మి అనే రైతు క్షేత్రంలో నిర్వహించిన మునగ సాగు మొక్కలు నాటే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని మొక్క నాటడం జరిగింది.**



యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్ 22 (మనం ప్రతినిధి) : ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఉద్యాన శాఖ నుండి డ్రిప్పు పరికరాలు మూడు ఎకరాలకు రాయితీపై మరియు మునగ మొక్కలు సిఓఈ జీడిమెట్ల ఉద్యాన శాఖ నుండి అందజేయడం జరిగింది. మునగ సాగు విధానం, నీటి వినియోగం, ప్రత్యామ్నాయ పంటల ప్రాధాన్యతకు సంబంధించిన అంశాలను పరిశీలించి, అనంతరం మునగ మొక్కను నాటారు.ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గి భూగర్భ జలమట్టాలు తక్కువగా ఉన్నందున భవిష్యత్తులో నీటి కొరత అయ్యే పరిస్థితులను ముందుగానే దృష్టిలో

- మిగతా 2లో..

### ప్రజలకు వేగవంతమైన

# సేవలు అందించాలి

**కేసుల దర్యాప్తులో నాణ్యత, నేరస్థులకు శిక్షలు పడేలా కృషి చేయాలి**

**ఎస్పీ కె. నరసింహ ఐపీఎస్**

**ఆత్మకూరు పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ**

ఆత్మకూర్ ఎస్ అక్టోబర్ 22 మనం న్యూస్ : ఆత్మకూరు పోలీస్ స్టేషన్‌ను సూర్యాపేట జిల్లా ఎస్పీ కె. నరసింహ ఐపీఎస్ గారు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్

- మిగతా 2లో..









# ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన కల్పించాలి

మొదటి పేజీ తరువాయి

ఉంచుకోవాలని సూచించారు. తాగునీటి అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ ప్రతి నీటి బొట్టును పొదుపుగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నీటి లభ్యత తగ్గిన సందర్భాల్లో పంటలకు తగినంత నీరు అందక దిగుబడులపై ప్రభావం పడే అవకాశం ఉన్నందున, రైతులు పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపికలో మార్పులు చేసుకోవాలని సూచించారు. తక్కువ నీటి వినియోగంతో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించి, అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు. మునగ వంటి ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించడం ద్వారా నీటి కొరత పరిస్థితులను ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలు తీసుకోవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. వ్యవసాయ, ఉద్యాన , సంబంధిత శాఖల అధికారులు సమన్వయం తో కలిసి పని చేయాలన్నారు. వాతావరణ పరిస్థితులు, నీటి లభ్యతను పరిగణనలోకి తీసుకొని రైతులు పంటల సాగు ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి హేమలత , జిల్లా వ్యవసాయ అధికారి వెంకటరమణా రెడ్డి , జిల్లా విద్యా శాఖ అధికారి బిక్షపతి,ఉద్యాన అధికారి కవిత, సోలిపేట గ్రామ సర్పంచ్ పావని ఇంద్రసేనారెడ్డి, ఎమ్మార్వో బొమ్మలరామారం, ఎంపీడీవో, ఉపాధి హామీ సిబ్బంది , మొరింగా మిషన్ సిబ్బంది, దీశాలి ఎఫ్ పి ఓ సభ్యులు మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.





# ప్రజలకు వేగవంతమైన సేవలు అందించాలి

మొదటి పేజీ తరువాయి

స్టేషన్‌లో రికవరీలో ఉన్న వాహనాలు, కేసులకు సంబంధించిన సామగ్రిని పరిశీలించారు. స్టేషన్ పరిసరాలను తనిఖీ చేయడంతో పాటు, వివిధ రకాల రికార్డులు, కేసు దస్త్రాలు, కేసుల దర్యాప్తు పురోగతిని సమీక్షించారు. పోలీస్ సిబ్బంది పనితీరు, సామర్థ్యం, శిక్షణ తదితర అంశాలపై సిబ్బందితో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ.. పోలీస్ సిబ్బంది సమర్ధవంతంగా విధులు నిర్వహిస్తూ ప్రజలకు వేగవంతమైన, నాణ్యమైన సేవలు అందించాలని ఆదేశించారు. ప్రతి పౌరుడికి రక్షణ కల్పించడం పోలీసుల ప్రాథమిక విధి అని పేర్కొన్నారు. కేసుల నమోదు, దర్యాప్తు ప్రక్రియలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్ధవంతంగా వినియోగించుకుంటూ, నేరస్థులకు న్యాయస్థానాల్లో శిక్షలు పడేలా నాణ్యమైన ఆధారాలను సేకరించి దర్యాప్తు చేయాలని సూచించారు.




## నేరాల నియంత్రణకు నిరంతర గస్తీ, పటిష్టమైన నిఘా

పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలను సమర్థవంతంగా అరికట్టాలని, నిరంతరం తనిఖీలు నిర్వహిస్తూ గస్తీని ముమ్మరం చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో పోలీసులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రతి గ్రామాన్ని సందర్శిస్తూ స్థానిక పరిస్థితులు, సమస్యలు, నేరాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించేందుకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో యువత చెడు వ్యసనాలకు, అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాల నివారణతో పాటు రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పోలీసులు సమ–ర్థవంతంగా పనిచేసినప్పుడే ప్రజల్లో పోలీస్ శాఖపై నమ్మకం, విశ్వాసం పెరుగుతాయని ఎస్పీ గారు పేర్కొన్నారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. ఈ తనిఖీలో సూర్యాపేట రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్, ఆత్మకూరు ఎస్సై ఐలయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# రామకోటి ఆలయంలో మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి పూజలు

నల్లగొండ –అక్టోబర్ 2( మనం న్యూస్) : నల్లగొండ పట్టణంలోని బీట్ మార్కెట్ యార్డులో గల రామకోటి స్తూప దేవాలయంలో గురువారం దుర్గామాత శోభయాత్ర ఘనంగా ప్రారంభమైంది. మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ శ్రీమతి బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి దంపతులు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శోభయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో పట్టణ ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు యమ కవితా దయాకర్, రేగట్ట లింగస్వామి గౌడ్, వెంకటేశ్వర్లు యాదవ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్ యాదవ్, ఆర్యవైశ్య సంఘం నేతలు పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధి రహిత జిల్లాగా తీర్చి దిద్దాలి

సూర్యాపేట టౌన్, అక్టోబర్ 22 మనం న్యూస్: జిల్లాను కుష్టు వ్యాధి రహితంగా తీర్చి దిద్దాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి పెండెం వెంకటరమణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 3,54,536 కుటుంబాలను సర్వే చేయించడం జరిగిందని, ఇందు కొరకు 1,026 టీములు, 2,052 మంది ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది పని చేస్తున్నట్లు పేర్కొన్నారు. చర్మంపై స్పర్శ జ్ఞానం (తెలివి) తగ్గిన లేత లేదా ఎరుపు రంగు మచ్చలు ఉండటం, చేతులు, కాళ్లలో తిమ్మిర్లు లేదా బలహీనత అనిపించడం, గాయాలైనప్పటికీ నొప్పి తెలియకపోవడం వంటివి వచ్చిన వెంటనే దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందన్నారు.

# రైతులకు ఇబ్బంది లేకుండా పత్తి కొనుగోలు చేయాలి

మొదటి పేజీ తరువాయి

క్వింటాలు పత్తి 9160/–రూపాయలకు కొనుగోలు చేయడం జరుగుతున్నదని ప్రైవేట్ వ్యాపారస్తులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. రైతుల నుండి అలాగే కొనుగోలు కేంద్రం నిర్వాహకుల నుండి సమస్యలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. తూకం ఎలా చేస్తున్నారని అడుగుతూ రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని, సిసిఐ కొనుగోలు కేంద్రం రిజిస్టర్ కు జిన్నింగ్ మిల్లు రిజిస్టర్ కు తేడా ఉండకుండా చూడాలన్నారు. తూకం, ధరల్లో తేడా లేకుండా కొనుగోలు చేయాలని చెప్పారు. పక్కనే ఉన్న పత్తి రైతులతో కలెక్టర్ మాట్లాడారు. ఎక్కడినుండి వచ్చారని?ఎకరాకు ఎన్ని క్వింటాళ్లు వస్తుందని? ప్రస్తుతం గ్రామాలలో భూగర్భ జలాల పరిస్థితి ఎలా ఉందని? గత యాసంగిలో ఎలాంటి పంటలు వేశారని అడిగి తెలుసుకున్నారు. ఎల్ నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రానున్న యాసంగిలో రైతులు నీరు అందుబాటులో ఉన్నచోట వరి వేయకుండా జొన్నలు ,సజ్జలు, పుచ్చకాయ, కూరగాయలు వంటి పంటలను వేసుకోవాలని, సమిష్టి వ్యవసాయం చేసేందుకు ముందుకు వస్తే రైతులు వారి పంటకి తగ్గట్టుగా అమ్ముకునేందుకు జిల్లా యంత్రాంగం తరఫున ఏర్పాటు చేస్తామని, ఈ విషయంపై ప్రణాళిక రూపొందించాలని జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్ ను, అలాగే డిసీఓ మమత, మార్కెటింగ్ శాఖ ఏ డి ఛాయాదేవిలను ఆదేశించారు. వేసవిలో రైతులు కూరగాయలు లాంటివి పండిస్తే నిలువ ఉంచుకునేందుకు ఆలోచించాలని,

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల గోదాములను మిల్లెట్స్ నిల్వ ఉంచుకునేందుకు సిద్ధం చేయాలని చెప్పారు. అలాగే పంట పండించగానే రైతులు అమ్ముకునే విధంగా వారికి మార్కెటింగ్ అనుసంధానం చేసేలా చూడాలని మార్కెటింగ్ శాఖ ఏడిని ఆదేశించారు. మినుములు, కుసుమ, ఆముదం వంటి పంటలు కూడా పండించేందుకు మునుగోడు ప్రాంతంలో భూములు అనుకూలంగా ఉన్నందున సమిష్టి వ్యవసాయం చేయడం ద్వారా ప్రతి రైతు మార్కెట్ కు వెళ్లకుండా ఉన్నచోటనే అమ్ముకునేందుకు అవకాశం ఉంటుందని, మార్కెట్ ను కల్పించే ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశించారు. నీరు ఉన్నచోట మిల్లెట్స్ తో పాటు, కూరగాయలు పండించే రైతులకు సబ్సిడీపై బిందు, తుంపర పరికరాలతో పాటు ,విత్తనాలు కూడా సబ్సిడీపై ఇచ్చే ఏర్పాటు చేస్తామని, రైతులు ముందుకు వచ్చి స్వల్ప కాలంలో కాలంలో పండే పంటలు వేసుకోవాలని చెప్పారు. రైతులకు సబ్సిడీపై విత్తనాలు, సౌకర్యాలతో పాటు, మార్కెటింగ్ అనుసంధానం, ప్రాసెసింగ్ యూనిట్లకు ప్రణాళిక రూపొందించాలని జిల్లా వ్యవసాయ అధికారిని ఆదేశించారు. జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్, మార్కెటింగ్ ఏ డి ఛాయాదేవి, డిసిఓ మమత, సిసిఐ అధికారులు, తదితరులు ఉన్నారు.

# ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ప్రత్యేక గ్రామసభ

**ప్రతి పొలానికి పంట కుంట, ప్రతి ఇంటికి ఇంకుడు గుంత ఏర్పాటు చేయాలి**

**జడ్పీ సీఈఓ శోభారాణి**



బీబీనగర్: అక్టోబర్22, (మనం న్యూస్) : ఎల్‌నినో ప్రభావంతో రాబోయే రోజుల్లో కరువు తీవ్రత పెరిగే అవకాశం ఉండటంతో, తాగునీటి సమస్యను అధిగమించేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని జడ్పీ సీఈఓ శోభారాణి సూచించారు. గురువారం మండలంలోని ఎర్రబెల్లితండా గ్రామపంచాయతీలో ఆమె ఆధ్వర్యంలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి రైతు పొలంలో పంట కుంట, ప్రతి ఇంటికి ఇంకుడు గుంత, ప్రతి గ్రామంలో ఊట కుంటల ఏర్పాటుతో పాటు భూగర్భ జలాల పెంపునకు అవసరమైన పనులను గుర్తించాలని సూచించారు. వర్షపు నీరు వృథా కాకుండా నిల్వ చేసుకునే చర్యలు చేపట్టాలని, రాబోయే ఎనిమిది నెలల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. అలాగే VB-G RAM G పథకం కింద గ్రామానికి అనువైన పనులను గుర్తించి, నీటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, తహసీల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి, సర్పంచ్ చందు నాయక్, ఎపిఓ కళావతి, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గోలి పింగల్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బీబీనగర్ ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు



బీబీనగర్, అక్టోబర్ 22 (మనం న్యూస్): కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి జన్మదిన వేడుకలు బీబీనగర్ పట్టణంలోని జీపీఆర్ నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీబీనగర్ ప్రెస్ క్లబ్‌కు చెందిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాసేవలో మరింత ముందుకు సాగుతూ ఉన్నత స్థానాలను అధిరోహించాలని జర్నలిస్టులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు గోసుకొండ సంజీవరావు, కాటపల్లి వెంకటేష్ గౌడ్, రెడ్డబోయిన మహేష్, మంచాల అనిల్ కుమార్, పాముకుంట్ల ఉషా కిరణ్, బింగి చంద్రశేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కొండమడుగులో ఘనంగా పండుగ సాయన్న ముదిరాజ్ 174వ జయంతి



బీబీనగర్: అక్టోబర్22, (మనం న్యూస్) : తెలంగాణ రాబిన్‌హుడ్, ప్రజా వీరుడు పండుగ సాయన్న ముదిరాజ్ 174వ జయంతిని కొండమడుగు గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన ఆశయాలను సాధించాలని, సమాజ అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ భాషబోయిన పెంటయ్య, ఉపసర్పంచ్ అరిగె శ్రీధర్, మాజీ ఉపసర్పంచ్ కనకబోయిన గోపాల్, మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షుడు భువనగిరి బాలరాజ్, రాజ మల్లేష్, అరిగె వెంకటేష్, కనకబోయిన కిషోర్, పాలకవర్గ సభ్యులు బొడ్డు రజిత భాస్కర్, జాంగిర్, బాలరాజ్, ఎట్టయ్య, నాగరాజ్, శ్రీరాములు, వేణు, నరసింహ, అప్పదాసు, మల్లేష్, నవీన్, కృష్ణ, రాము, అజయ్, వినీత్, వెంకటేష్, సంజీవ, సురేష్, కొప్పుల లక్ష్మారెడ్డి, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వేరోస్ డే వేడుకలు

కోదాడ,అక్టోబర్ 22(మనం న్యూస్): పట్టణంలోని ఎమ్మెస్ కళాశాలలో స్వేరోస్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు.. గురుకులాల సృష్టికర్త ఎస్సార్ శంకరన్ జన్మదినాన్ని స్వేరోస్వేరోస్డేగా జరుపుకుంటారు.. కోదాడలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన చీఫ్ కన్వీనర్ బల్లూరి దుర్గయ్య మాట్లాడుతూ ధ్యాన సమాజ నిర్మాణమే లక్ష్యంగా అక్షరం ఆర్థికం ఆరోగ్యం ఆత్మగౌరవం అనే నినాదంతో 2012లో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆలోచన విధానంలో నుండి ఆవిర్భవించిన స్వేరోస్ అణచివేయబడిన వర్గాలు అన్ని రంగాలలో ఆకాశమే హద్దుగా అభివృద్ధి చెందడానికి ఏర్పాటు చేయబడిందని, అణచివేయబడిన వర్గాల జీవితాలలో నూతన సాంకేతిక జీవన విధానాన్ని అలవాటు చేయడం, భవిష్యత్తు సవాళ్లను కూడా ఎదుర్కొనే విధంగా తయారు చేయడం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా స్వేరోస్ జెండాను ఎగురవేసి, ఎస్ఆర్ శంకరన్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేశారు కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చెరుకుపల్లి కిరణ్, చెడపంగు రవికుమార్, విజయనిర్మల, జ్యోతి రాణి,ఉపేందర్, రాకేష్ శివాజీ, వివిధ గ్రామాల స్వేరోస్ సభ్యులు పాల్గొన్నారు





# కేటీఆర్‌ను కలిసిన చింతల వెంకటేశ్వరరెడ్డి, బూడిద భిక్షమయ్య గౌడ్

బీబీనగర్: అక్టోబర్22, (మనం న్యూస్) : దసరా పండుగను పురస్కరించుకొని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు చింతల వెంకటేశ్వరరెడ్డి, ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్‌కు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. పండుగ సందర్భంగా ఆయనతో ఆత్మీయంగా ముచ్చటించారు.



# హరీశ్‌రావుకు దసరా శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నాయకులు

బీబీనగర్: అక్టోబర్22, (మనం న్యూస్): దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావును పలువురు బీఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యాదాద్రి భువనగిరి పార్లమెంటరీ ఇన్‌చార్జి క్యామ మల్లేష్ కురుమ, కొమురవెల్లి మల్లన్న దేవస్థానం మాజీ చైర్మన్ సెల్వెల్ల సంపత్ కురుమ, గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండెబోయిన అయోధ్య యాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోము రమేష్ కురుమ తదితరులు పాల్గొన్నారు.



# పట్టభద్రుల ఓటర్ నమోదు అవగాహన కార్యక్రమం

త్రిపురారం అక్టోబర్ 22 మనం న్యూస్ : కంపసాగర్ గ్రామంలో నల్గొండ, ఖమ్మం,వరంగల్ పట్టభద్రుల ఓటరు నమోదు అవగాహనా కార్యక్రమం లో పాల్గొన్న త్రిపురారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అలంపల్లి జానయ్య, మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమల్ల బుచ్చిరెడ్డి,మాజీ ఎంపీపీ సలహాదారుడు అనుముల శ్రీనివాసరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ మర్ల చంద్రా రెడ్డి, సీనియర్ నాయకులు గొపగాని శ్రీనివాస్,మాజీ పాక్స్ చైర్మన్ అనుముల అనంతరెడ్డి, సీనియర్ నాయకులు లక్ష్మా రెడ్డి, రంగా రెడ్డి,హుస్సేన్,పిబి రవి, అవిరెండ్ల వీరయ్య,డ్రిప్ వెంకట్ రెడ్డి,సర్పంచ్ కొండా రమాదేవి భాస్కర్,వార్డు మెంబర్స్ మీసాల సైదులు,అవిరెండ్ల రవి, మైనం సైదులు,కలకొండ శ్రీను, అవిరెండ్ల శివ,అవిరెండ్ల వెంకయ్య,బొజ్జ సోమయ్య, బందరపు యాదగిరి,యల్లావుల కృష్ణ,శ్రీను,అవిరెండ్ల జానయ్య, అవిరెండ్ల అశోక్,వరంగి నాగరాజు,ఇరిగి సైదులు, ప్రభాకర్,మైనం యల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## హరితహారం మొక్కలను కాపాడుదాం : సర్పంచ్ నాగయ్య

కోదాడ, అక్టోబర్ 22(మనం న్యూస్): గ్రామంలో ప్రకృతి వనంలో పెంచిన మొక్కలను, గ్రామంలోని రోడ్ల వెంబడి నాటిన మొక్కలను సంరక్షించడంలో భాగంగా ఈరోజు మొక్కలకు గ్రామ సర్పంచి మందుల నాగయ్య ప్రకృతి వనం సిబ్బందితో కలిసి మొక్కలకు నీరు పోయించి, వాటి సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. మొక్కలను సంరక్షించడం ద్వారా గ్రామాన్ని పచ్చదనంతో నింపాలని, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఫీల్డ్ ఆఫీసర్ భిక్షం, ప్రకృతి వనం సిబ్బంది పాల్గొన్నారు.



## కనీస వేతనాల జీవో 6 అమలు చేయాలి

### సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చంద్రారెడ్డి .. ధర్నాలను జయప్రదం చేయండి..

బీబీనగర్: అక్టోబర్22, (మనం న్యూస్) : ఈ నెల 25, 26 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే మల్టిపుల్ డేస్ ధర్నాలను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కోమటిరెడ్డి చంద్రారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం బీబీనగర్‌లో ధర్నా వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అన్ని పరిశ్రమల్లో కనీస వేతనాల జీవో 6 అమలు చేయాలని, వార్షిక బోనస్ చెల్లించాలని, కార్మిక చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ బండారు శ్రవణ్ కుమార్, బండారు శ్రీరాములు, గాడి శ్రీనివాస్, దండబోయిన శ్రీశైలం, గుగులోతు భాస్కర్, నజీర్, లోకదాస్ శ్రీధర్, గుండెగల్ల బాలరాజు, కుంట యాదగిరి రెడ్డి, ఆకునూరి రాజమౌళి పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ యువజన కమిటీ ఎన్నిక



సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 22, మనం న్యూస్: మండలంలోని వాయిలపల్లి గ్రామ బి ఆర్ ఎస్ యువజన సంఘం ఎన్నికను బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నరి నరసింహ అధ్యక్షతన ఎన్నుకున్నారు. యువజన అధ్యక్షులుగా బొమ్మకంటి సంజీవ, ఉపాధ్యక్షులుగా వనం చెందు, ప్రధాన కార్యదర్శిగా నారగోని ప్రసాద్ లను ఎన్నుకున్నారు. ఈ ఎన్నిక కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జక్కర్తి పాపయ్య, మాజీ ఎంపిటీసీ ధోటి జంగయ్య, వనం స్వామి, గుండెపంగా మహేష్, దోటి నరసింహ, జింకల యాదయ్య, గూని స్వామి, గుండపంగా మల్లేష్, పులకరం నరసింహ, రాజశేఖర్, జక్కడితి రవితేజ, రాంనర్సింహ, ఎల్లబిసి మల్లేష్, యువకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పట్టభద్రుడు ఓటు నమోదు చేసుకోవాలి



సూర్యాపేట అక్టోబర్ 22 (మనం ప్రతినిధి) అర్హులైన ప్రతి పట్టభద్రుడు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 15వ వార్డులో కౌన్సిలర్ పిల్లల భవాని రమేష్ నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి ఖమ్మం వరంగల్ నల్గొండ జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు సహాయ కేంద్రాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదితతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, అర్హులైన ప్రతి పట్టభద్రుడు తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటర్ల నమోదుపై అవగాహన కల్పించడంతో పాటు, నమోదు ప్రక్రియలో అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ఇలాంటి కేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. అర్హులైన పట్టభద్రులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఉమ్మడి ఖమ్మం-వరంగల్-నల్గొండ జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డికి మద్దతు తెలిపి, ఆయన విజయానికి కృషి చేయాలని పట్టభద్రులను కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు, 48వ వార్డు కౌన్సిలర్ వెలుగు వెంకన్న, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, వార్డు కౌన్సిలర్లు నాగుల వాసు, పాలగాని కృష్ణ, కాంగ్రెస్ నాయకులు సైదిరెడ్డి, ధర్మా నాయక్, వల్దాసు దేవేందర్, తండు శ్రీనివాస్, అరవింద రెడ్డి, లింగరాజు, పిల్లల వెంకన్న, జాకబ్, మేరెడ్డి ఉపేందర్, జోగం సైదులు, మహేష్ పాల్గొన్నారు.





## పింగల్ అన్న సేవాదల్ ఆధ్వర్యంలో గోలి పింగల్ రెడ్డి జన్మదిన వేడుకలు

బీబీనగర్: అక్టోబర్22, (మనం న్యూస్) : మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం పింగల్ అన్న సేవాదల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, అభిమానులు, కార్యకర్తలు, నాయకులు, శ్రేయోభిలాషులు ఆయనకు పూలమాలలు వేసి, శాలువాతో సత్కరించి, కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు నిస్వార్థంగా సేవలందిస్తూ, కష్టసుఖాల్లో అండగా నిలిచే గోలి పింగల్ రెడ్డి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.





# పిడమర్తి నాగార్జున కుటుంబానికి ఆర్థిక భరోసా



ఆత్మకూర్ ఎస్ అక్టోబర్ 22 మనం న్యూస్ : మండల పరిధిలోని తుమ్మల పెన్‌పహాడ్ లో ప్రమాదవశాత్తు మృతి చెందిన పిడమర్తి నాగార్జున కుమార్తె భవిష్యత్తుకు భరోసా కల్పించాలనే ఉద్దేశంతో పలువురు దాతలు, యువజన సంఘాలు, వివిధ సంస్థలు, స్నేహితుల సహకారంతో మొత్తం రూ.2 లక్షల ఆర్థిక సహాయాన్ని అందించేలా డిపాజిట్ చేశారు. ఈ క్రమంలో గురువారం నాగార్జున కుమార్తె పేరు మీద సుకన్య సమృద్ధి యోజన (ఎస్ఎ) పథకంలో రూ.1,50,000 డిపాజిట్ చేశారు. అలాగే నాగార్జున సతీమణి రేణుక పేరు మీద రూ.50,000ను ఒక సంవత్సరం కాలపరిమితితో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. ఏడాది అనంతరం ఫిక్స్‌డ్ డిపాజిట్ మొత్తాన్ని తీసి సుకన్య సమృద్ధి యోజన ఖాతాలో జమ చేయాలని నిర్ణయించారు. ఈ పథకంలో వార్షిక డిపాజిట్ పరిమితి రూ.1,50,000 కావడంతో ఈ విధంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కష్టకాలంలో నాగార్జున కుటుంబానికి అండగా నిలిచి, ఆయన కుమార్తె భవిష్యత్తుకు ఆర్థిక భద్రత కల్పించేందుకు ముందుకు వచ్చిన ప్రతి ఒక్కరికీ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారం, మానవత్వం, ఐక్యతకు ఈ కార్యక్రమం నిదర్శనంగా నిలిచింది. సహకరించిన వారు: తుమ్మల పెన్‌పహాడ్, నూతనకల్ పదవ తరగతి మిత్రులు, అన్ని యువజన సంఘాలు, బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ తుమ్మల పెన్‌పహాడ్, జై భీమ్ సోషల్ ఆర్గనైజేషన్, వట్టే జానయ్య యాదవ్, రక్ష ఫౌండేషన్, బీవీ ఫౌండేషన్, పి. లింగరాజు ఎస్ఎల్, ఇతర దాతలు, నాగార్జున కుటుంబ సభ్యులు సహకరించారు.

# గురుకులాల స్ఫూర్తిని కొనసాగిస్తున్న స్వేరో నెట్‌వర్క్

**ఎస్. ఆర్ శంకరన్ ను స్మరించుకుంటూ ఘనంగా స్వేరో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

**పేద విద్యార్థుల ఉన్నతికి "అక్షరం, ఆరోగ్యం, ఆర్థికం, ఆత్మగౌరవం" లక్ష్యంగా కృషి**



తుంగతుర్తి, అక్టోబర్ 22,(మనం న్యూస్) : ఐఏఎస్ అధికారిగా ఉంటూ నాటి ప్రభుత్వ సహకారంతో గురుకులాల స్థాపనకు కృషిచేసి ఎంతోమంది పేద విద్యార్థుల ఉన్నతికి బాటలు వేసిన ఎస్.ఆర్ శంకరన్ జయంతి ని పురస్కరించుకొని గురుకులాల మాజీ కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఐపీఎస్ (వాలంటరీ అడిషనల్ డీజీపీ) నేతృత్వంలో స్థాపించిన స్వేరోస్ డే ఆవిర్భావ వేడుకలను గురువారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో సీనియర్ స్వేరో నాయకులు కొండగడుపుల ఎల్లయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా స్వేరో రాష్ట్ర ఉపాధ్యక్షులు మచ్చ నరసయ్య మాట్లాడుతూ... ఐఏఎస్ అధికారిగా ఉంటూ ఎంతో మంది పేద విద్యార్థుల కోసం గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసి పేదరికం నుంచి ఎన్నో కుటుంబాలను ఉన్నతంగా తీర్చిదిద్దిన గొప్ప వ్యక్తి ఎస్ఆర్ శంకరన్ అని అన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా గురుకులాల మాజీ కార్యదర్శి రిటైర్డ్ ఐపిఎస్ అధికారి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్వేరో నెట్వర్క్ ను స్థాపించి అక్షరం, ఆరోగ్యం, ఆర్థికం, ఆత్మగౌరవం అనే నాలుగు ప్రధాన నినాదాలతో స్వేరో సంస్థ పేద బిడ్డల జీవితాలను ప్రపంచానికి కేంద్ర బిందువుగా నిలబెట్టాలని లక్ష్యంతో పనిచేస్తున్నారని అన్నారు. పేద బిడ్డలకు ఉన్నత విద్య అందించాలని లక్ష్యంతో ఎస్.ఆర్ శంకరన్ స్థాపించిన గురుకులాల స్ఫూర్తిని కొనసాగిస్తూనే డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ "స్వేరోస్ డే" ను నామకరణం చేశారని గుర్తు చేశారు. మలావత్ పూర్ణ, ఆనంద్ లను ఎవరెస్టు శిఖరం ఎక్కించి "మేము ఎవరి కంటే తక్కువ కాదు"అని స్వేరోలు నిరూపించారని తెలిపారు. డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రేరణతో నేడు స్వేరోలు అన్ని రంగాలలో అగ్రస్థానంలో నిలుస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వేరో నాయకులు కొండగడుపుల నవీన్, గుండగాని మహేష్, చింతకుంట్ల పరమేష్, పసుపులేటి చింటూ, గురుకుల విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ దేశీ విప్లవ వీరుడు పండుగోల్ల సాయన్న

**బీసీఫ్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సీతా మహాలక్ష్మి ముదిరాజ్**

చందూర్, అక్టోబర్ 22 (మనం న్యూస్) : పండుగ సాయన్న తెలంగాణలోని పాలమూరు ప్రాంతంలో పేదలు, అణగారిన ప్రజల కోసం పోరాడిన జానపద ప్రజావీరుడిగా ప్రసిద్ధి చెందారని బీసీఫ్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు లింగన్న బోయిన సీతా మహాలక్ష్మి అన్నారు. ఈరోజు ఎల్బీనగర్లో పండుగ సాయన్న 174వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ సంపన్న భూస్వాములు, దొరలు, దేశ్ముఖ్ల దోపిడీని ఎదిరించి, పేదలకు సహాయం చేసిన వ్యక్తిగా ప్రజల జ్ఞాపకాల్లో నిలిచరని అన్నారు. అందుకే ఆయనను "తెలంగాణ రాబిన్హుడ్" అని పిలుస్తారు.మల్లయోదుడు బుజబలం కండబలం కలిగిన సాయన్న ఆయన కాలంలో కరువు తాండవం చేస్తున్న కాలంలో చలించిన సాయన్న .ప్రజా సైన్యం నిర్మాణం చేసి కరువు దాడులు చేసి పేదల పక్షాన నిలబడినాడు. రాష్ట్ర ప్రభుత్వము అధికారికంగా పాపన్న జయంతి వర్ధంతిలను నిర్వహించాలి. మరియు ట్యాంక్ బండ్ పైన పండుగ సాయన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి. ముదిరాజ్ కులాన్ని ఐ నుండిూా లోకి మార్చాలి. పండుగ సాయన్న జీవిత చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలి. ఈ కార్యక్రమంలో బీసీ ఎస్ ఫ్ రాష్ట్ర అధ్యక్షులుడ ఎల్బీనగర్ విగ్రహ కమిటీ అధ్యక్షులు గుంటి కురుమూర్తి ముదిరాజ్ బీసీ పీపుల్స్ ఫెడరేషన్ అధ్యక్షులు బొంగు వెంకటేష్ గౌడ్.,బీసీ ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గద్దె రత్నకుమారి ముదిరాజ్, ఎల్బీనగర్ విగ్రహ కమిటీ గౌరవ అధ్యక్షులు మాసుల నర్సింగ్ రావు ముదిరాజ్, గౌరవ అధ్యక్షులు బోయపల్లి లింగస్వామి గౌడ్ ఎల్ బి నగర్ విగ్రహ కమిటీ కార్యదర్శి సందుల కృష్ణ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక వసతులు మెరుగుపరచాలి

**కలెక్టర్ అనురాగ్ జయంతి**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు 22 (మనం ప్రతినిధి) : యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం సోలిపేట గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్ర భవనాలను గురువారం జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంగన్వాడీ కేంద్రం భవనాని పరిశీలించి విద్యార్థులు, చిన్నారుల భద్రతను దృష్టిలో ఉంచుకొని భవనానికి వెంటనే మరమ్మతులు చేపట్టాల ని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించా రు. అనంతరం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి, విద్యార్థులకు తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్ల నిర్వహణ తదితర మౌలిక వసతులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ప్రస్తుతం ఎంతమంది విద్యార్థులు చదువు తున్నారు. గ్రామంలో మొత్తం ఎంతమంది పాఠశాల వయస్సు పిల్లలు ఉన్నారు, వారిలో ఎంతమంది ప్రైవేట్ పాఠశాలలకు వెళ్తున్నారనే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాల ల్లో నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు కల్పించి, ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు సైతం ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం రామునితండా గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. చిన్నారులకు వంట తయారీ, ఆహార పంపిణీకి అనుకూ లంగా ఉండేలా కిచెన్ షెడ్ నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు.ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో విద్యార్థులు, చిన్నారులకు సురక్షితమైన వాతావరణం, నాణ్యమైన విద్య, మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. బొమ్మలరామారం మండలం మల్యాల గ్రామంలోని కేజీబీవీ పాఠశాల, జూనియర్ కళాశాల భవనాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాసంస్థలు, కేజీబీవీ జూనియర్ కళాశాలల్లో విద్యనభ్య సిస్తున్న విద్యార్థులను ఈ విద్యా సంవత్సరం నుంచి జేఈఈ, నీట్ వంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు సన్నద్ధం చేసేందుకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లపై కలెక్టర్ సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. శిక్షణ తరగతుల నిర్వహణకు అవసరమైన తరగతి గదులు, విద్యార్థుల వసతి, ఇతర మౌలిక సదుపాయాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు అవసరమైన వసతి, బోధన సదుపాయాలు కల్పించేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి బిక్షపతి, ఎంపిడిఓ, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# మర్రిగూడలో ఘనంగా పండుగ సాయన్న 174వ జయంతి

మర్రిగూడ అక్టోబర్ 22 (మనం న్యూస్) : మండల కేంద్రంలో పండుగ సాయన్న 174వ జయంతి వేడుకలను ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి సంఘం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పేదల హక్కుల పరిరక్షణ కోసం, సామాజిక న్యాయం సాధన కోసం సాయన్న జీవితాంతం చేసిన పోరాటాలు, అందించిన సేవలను వక్తలు ఈ సందర్భంగా స్మరించుకున్నారు.ముదిరాజ్ సంఘం మండల నాయకులు జింకల లింగస్వామి ముదిరాజ్ మాట్లాడుతూ, బహుజన వర్గాల హక్కుల కోసం పండుగ సాయన్న చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. సమాజంలో అణగారిన వర్గాలకు ఆత్మగౌరవాన్ని అందించడంలో ఆయన చేసిన త్యాగాలు మరువలేనివని కొనియాడారు. సాయన్న ఆశయ సాధనకు ముదిరాజ్ సంఘం ఐక్యంగా కృషి చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డెంకాని జానయ్య ముదిరాజ్,కుక్కల వెంకటేష్ ముదిరాజ్ , ,జింకల రమేష్ ముదిరాజ్ ,కుక్కల మహేందర్ ముదిరాజ్ ,డెంకని రవి ముదిరాజ్ ,జింకల కృష్ణ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దివంగత దశరథ్ జన్మదిన వేడుకలు

**జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ కేక్ కట్ చేసిన బావ సుధాకర్**

మాడుగులపల్లి అక్టోబర్ 2 (మనం న్యూస్) : ఆత్మీయులు భౌతికంగా దూరమైనా వారి జ్ఞాపకాలు మనసులో చిరస్థాయిగా నిలిచిపోతాయనే భావనకు నిదర్శనంగా దివంగత బొల్లంపల్లి దశరథ్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలం కుక్కడం గ్రామంలో దశరథ్ బావ బొంగరాల సుధాకర్ కుటుంబ సభ్యులతో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. బొల్లంపల్లి దశరథ ఏడాది క్రితం మృతిచెందడంతో, ఆయన పుట్టినరోజు సందర్భంగా జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ సుధాకర్ తన కుమార్తెతో కలిసి కేక్ కట్ చేశారు.



త్రిపురారం మండలం కంపాలపల్లి గ్రామానికి చెందిన దశరథ తమ మధ్య లేకపోయినా, ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ కుటుంబ సభ్యులు భావోద్వేగానికి గురయ్యారు. సంతోషకరమైన సందర్భాల్లో ఆత్మీయులు మన మధ్య లేకపోవడం బాధాకరమైనప్పటికీ, జ్ఞాపకాలను పదిలంగా ఉంచుకోవడమే వారికి ఇచ్చే నిజమైన నివాళి అని ఈ కార్యక్రమం చాటిచెప్పింది. దశరథ్తో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుం టూ కుటుంబ సభ్యులు ఆయన జ్ఞాపకాలను నెమ-రువేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నకరేకంటి వెంకన్న, నకరేకంటి నాగేష్, బొంగర్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పండుగ సాయన్న 174వ జయంతి వేడుకలు

**గస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు**



యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్ 22 (మనం ప్రతినిధి) : యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పండుగ సాయన్న 174వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు ముఖ్య అతిథిగా హాజరై పండుగ సాయన్న చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి, పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, పండుగ సాయన్న సమాజంలోని పేదలు, బలహీన వర్గాల ప్రజల కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన జీవితం, పోరాట స్ఫూర్తి, సమాజం పట్ల ఆయన చూపిన నిబద్ధత నేటి తరానికి ఆదర్శప్రాయమని తెలిపారు. సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా బీసీ సంక్షేమ అధికారి సుబ్బారెడ్డి, కుల సంఘాల ప్రతినిధులు, సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి సుబ్బారెడ్డి, కుల సంఘ నాయకులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మహబూబ్ పేటలో ఎల్‌నినో ప్రత్యేక గ్రామసభ

**పాల్గొన్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు**

యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్ 22 (మనం ప్రతినిధి): యాదగిరిగుట్ట మండలం మహబూబ్ పేట గ్రామంలో ప్రారంభించిన ఎల్.నీ.నో ప్రత్యేక గ్రామ సభ జరుగుతుండగా గురువారం అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి, గ్రామసభ యొక్క ముఖ్య ఉద్దేశాలను అనగా రెండవ పంట వేసుకోవద్దని, బిబిజి రాంజీ పథకంలో భాగంగా ప్రతి వెజ్ సీకర్ కి 125 పని దినాలు కల్పించబడుచున్నదని, కల్పించబడిన 175 పనుల నుండి మహబూబ్ పేట గ్రామానికి సంబంధించిన పనులు ఎంచుకొని అత్యధికంగా వేజ్ పనులు చేసినట్లయితే దానికి అనుగుణంగా 40% మెటీరియల్ కాంపోనెంట్ పనులు మన గ్రామంలో చేసుకోవచ్చని ప్రజలకు వివరించారు. కార్యక్రమానికి సునీల్ కుమార్ మండల ప్రత్యేక అధికారి, నవీన్ కుమార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, గణేష్ నాయక్, మండల తాసిల్దార్, శ్రీనివాసరెడ్డి, మండల పంచాయత్ అధికారి ( ఇన్చార్జ్), జె ప్రజ్ఞ, ఏఈ మిషన్ భగీరథ, జయ ఏఈఈ ఇరిగేషన్, నరసయ్య ఏపీఓ, వెంకటేశ్వర్లు ఏపీఎం , పంచాయతీ కార్యదర్శి ,రమేష్ మరియు గ్రామ సర్పంచ్ రమేష్ మరియు గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు ప్రజలు హాజరైనారు.

# నేర నియంత్రణలో సీసీటీవీ కెమెరాలు కీలకం

**దర్యాప్తులో ప్రత్యక్ష ఆధారాలు**

**డి.ఎస్.పి కె.శివరాం రెడ్డి**



నల్గొండ-అక్టోబర్ 22( మనం ప్రతినిధి) : నల్గొండ పట్టణంలోని సూర్యవంశీ కాలనీలో కాలనీ వాసులు స్వచ్ఛందంగా ఏర్పాటు చేసిన 30 సీసీటీవీ కెమెరాలను నల్గొండ డీఎస్పీ కె. శివరాంరెడ్డి ప్రారంభించారు. కాలనీ వాసులందరూ ఐక్యంగా ముందుకు వచ్చి 30 సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకొని తమ కాలనీని ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దడం అభినందనీయమని డీఎస్పీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసులను పోలీస్ శాఖ తరపున అభినందించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ నేరాల నియంత్రణలో సీసీటీవీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని, నేరాలు జరిగినప్పుడు నిందితులను గుర్తించడంతో పాటు దర్యాప్తులో కీలకమైన ఆధారాలను అందిస్తాయని తెలిపారు. కాలనీలు, ప్రధాన రహదారులు, కూడళ్లు, ప్రవేశ మరియు నిష్క్రమణ మార్గాల్లో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా ప్రజలకు మరింత భద్రత కల్పించవచ్చని సూచించారు. ప్రజల భద్రత కోసం పోలీసులకు సహకరిస్తూ ప్రతి కాలనీ వాసి బాధ్యతగా సీసీటీవీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలని కోరారు. సూర్యవంశీ కాలనీ వాసుల చొరవ ఇతర కాలనీలకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.



**రాక్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో**

# ఘనంగా అమ్మవారి నిమజ్జనం

బీబీనగర్: అక్టోబర్22, (మనం న్యూస్) : మండలంలోని భట్టుగూడెం గ్రామంలో రాక్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో అమ్మవారి నిమజ్జన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ గగ్గలపల్లి పురుషోత్తం రెడ్డి, జర్నలిస్టులు కాటపల్లి అంజనేయులు, కాటపల్లి వెంకటేష్ గౌడ్, ఉపసర్పంచ్ మేకల రాములు యాదవ్, గ్రామ నాయకులు అంబటి సంతోష్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, నివాస్ రెడ్డి తదితరులు వేడుకలలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దుంప శివ, మేకల మల్లేష్, బాత్క మధు, నరసింహా, హరీష్, రమేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తులు, రాక్ స్టార్ యూత్ అసోసియేషన్ సభ్యులు దుర్గామాత ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

# ట్రాక్టర్ ఢీకొని మహిళ మృతి

**తండ్రి, తల్లిని కోల్పోయిన ఇద్దరు చిన్నారులు**

మాడుగులపల్లి, అక్టోబర్ 22 (మనం న్యూస్) : ఒక ప్రమాదం ఆ కుటుంబంలో తీరని విషాదాన్ని నింపింది. ఇప్పటికే తండ్రిని కోల్పోయిన ఇద్దరు చిన్నారులు.. ఇప్పుడు తల్లిని సైతం కోల్పోయి అనాథలుగా మిగిలారు. చిన్న వయసులోనే తల్లిదండ్రుల ప్రేమకు దూరమైన ఆ బాలికల పరిస్థితి స్థానికులను కలచివేస్తోంది. నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలం చెరువుపల్లి గ్రామానికి చెందిన మద్దెల అంజలి (35) గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. ఆమె మరణంతో కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరవు తున్నారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం మధ్యాహ్నం అంజలి తన కుమార్తె సంధ్యతో కలిసి స్కూటీపై చెరువుపల్లి నుంచి మాడుగులపల్లి వైపు వెళుతుండగా, ఎరుకల బండ ప్రాంతంలో ధాన్యం లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అంజలి తీవ్రంగా గాయపడింది. వెంటనే ఆమెను నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందింది.



### తల్లిదండ్రులిద్దరినీ కోల్పోయిన చిన్నారులు

అంజలి భర్త కొంతకాలం క్రితమే మృతి చెందాడు. అప్పటి నుంచి ఇద్దరు కుమార్తెలకు తల్లే ఆధారంగా ఉంటూ వారి ఆలనాపాలనా చూసుకుంటోంది. అయితే, రోడ్డు ప్రమాద రూపంలో మృత్యువు ఆమెను కబళించడంతో ఆ చిన్నారులు తల్లిదండ్రులిద్దరినీ కోల్పోయారు. తమకు అండగా నిలిచే తల్లి ఇక లేదన్న వాస్తవం ఆ బాలికల జీవితాల్లో తీరని శూన్యాన్ని మిగిల్చింది.

### చిన్నారులకు అండగా నిలవాలని విజ్ఞప్తి

తల్లిదండ్రులిద్దరినీ కోల్పోయిన చిన్నారులను కుటుంబ సభ్యులు, బంధువులు ఆదుకోవాల్సిన అవసరం ఉంది. సంబంధిత అధికారులు స్పందించి, బాలికల పరిస్థితిని పరిశీలించి, అర్హతల మేరకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఇతర సహాయాలు అందేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఈ ప్రమాదంపై మాడుగులపల్లి ఎస్సై సురేష్ యాదవ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## జర్నలిస్ట్ శంకర్‌ను తక్షణమే విడుదల చేయాలి

**బిసి పీపుల్స్ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్**

చండూర్ అక్టోబర్ 22, మనం న్యూస్ : న్యూస్‌లైన్ జర్నలిస్ట్ శంకర్‌ను పోలీసులు అరెస్ట్ చేయడం అత్యంత బాధాకరమని, అక్రమ అరెస్టులతో ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతుకలను నొక్కేయాలని చూస్తున్నారని బీసీ పీపుల్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బొంగు వెంకటేష్ గౌడ్ తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిరోజూ ప్రజా సమస్యలపై తన ఛానల్ ద్వారా గళం వినిపిస్తున్న జర్నలిస్ట్ శంకర్ ప్రస్తుతం ఎక్కడున్నాడో రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. శంకర్‌ను బేషరతుగా వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.





# ప్రభుత్వ ఆసుపత్రి ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

**కలెక్టర్ బి. చంద్రశేఖర్**

నల్లగొండ -అక్టోబర్ 2 (మనం ప్రతినిధి) : నకిరేకల్ ప్రభుత్వ ఆసుపత్రి ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ ఆస్పత్రి వైద్యులను ఆదేశించారు. గురువారం ఆయన నకిరేకల్ లోని వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసి ఓపి రిజిస్టర్, ఆసుపత్రి ద్వారా అందిస్తున్న సేవలను పరిశీలించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శోభ, ఇతర డాక్టర్లు, నర్సింగ్ సిబ్బందితో మాట్లాడారు . డాక్టర్లు సిబ్బంది హాజరు, ఫార్మసీ,ఎమర్జెన్సీ వార్డు, లేబర్ రూమ్, స్టోర్ రూమ్, గైనిక్ వార్డులను తనిఖీ చేశారు.

డాక్టర్లు ,సిబ్బంది సమయపాలన పాటించాలని, అలాగే ఆసుపత్రికి వచ్చిన వారందరికీ మంచి వైద్య సేవలందించాలని చెప్పారు. ఆసుపత్రిలో శానిటేషన్ సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా ,వాటిని పరిష్కరించేందుకు ప్రభుత్వానికి ఇదివరకే నివేదించడం జరిగిందని తెలిపారు. పార్కింగ్ కోసం ప్రత్యేక ఏర్పాటు చేయాలని, ఆస్పత్రి ఆవరణలో లైటింగ్, నీటి సరఫరా, పరిశుభ్రత ఉండేలా చూసుకోవాలని, ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా చూడాలని, వినియోగించిన సిరంజీలు, ఇతర చెత్త ను జాగ్రత్తగా డిస్పోజ్ చేయాలని చెప్పారు. డాక్టర్లు,నర్సింగ్ స్టాఫ్,ఇతర సిబ్బంది సమయానికి రావాలని, విధులు సక్రమంగా నిర్వహించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ఆయా వార్డులోని రోగులతో మాట్లాడుతూ డాక్టర్లు ఎలా సేవలందిస్తున్నారని? ఆసుపత్రి ఎలా ఉందని? అడిగి తెలుసుకున్నారు .ఆసుపత్రి ద్వారా నిర్వహించిన సాధారణ ప్రసవాలు సిజేరియన్ ప్రసవాల గురించి అడిగి తెలుసుకున్నారు.

# ఘనంగా పండుగ సాయన్న ముదిరాజ్ 174వ జయంతి

నల్లగొండ-అక్టోబర్ 22 ( మనం న్యూస్) : తెలంగాణ రాబిన్ హుడ్ అమరవీరుడు పండుగ సాయన్న ముదిరాజ్ 174వ జయంతి ఉత్సవాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నందున, నల్లగొండ జిల్లా కలెక్టరేట్ లో జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్, డీఆర్వో దశరథ్ నాయక్, జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ దొరలు, భూస్వాముల ఆగడాలకు వ్యతిరేకంగా బహుజనుల కోసం, అణగారిన బతుకుల బాగు కోసం ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు చేసిన మహనీయుడు పండుగ సాయన్న ముదిరాజ్ అని కొనియాడారు. ముందుగా నల్లగొండ జిల్లా ముదిరాజ్ సంఘం మరియు జిల్లా ముదిరాజ్ ఉద్యోగుల ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ఎదురుగా ఉన్న మున్సిపల్ పార్కు వద్ద పండుగ సాయన్న ముదిరాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడి నుంచి పెద్ద సంఖ్యలో ముదిరాజ్ లు కలెక్టరేట్ కు చేరుకొని అధికారికంగా నిర్వహించిన జయంతి సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు నల్ల సోమలన్న ముదిరాజ్ మాట్లాడుతూ, ముదిరాజుల ఆశాజ్యోతి అయిన పండుగ సాయన్న జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని, ఇందుకు సహకరించిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, పశుసంవర్ధక మరియు క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరికి నల్లగొండ జిల్లా ముదిరాజ్ సంఘం పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగి, అత్యంత పేదరికంలో ఉన్న ముదిరాజులను బీసీ-డి నుంచి బీసీ-ఏ గ్రూపులోకి మార్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి శారు. ఈ కార్యక్రమంలో జయంతి ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు కేశబోయిన శంకర్ ముదిరాజ్, అసోసియేట్ అధ్యక్షులు లోకనబోయిన రమణ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి బొల్లా వెంకట్ ముదిరాజ్, జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ కనుకు వెంకటనారాయణ ముదిరాజ్, జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు చక్రహరి రామరాజు, ప్రధాన కార్యదర్శి దుదుకు లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు పిట్టల శ్రీనివాస్, జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు వెలుగు రవి ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి పాముల అశోక్ ముదిరాజ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు, ఉద్యోగుల విభాగం జిల్లా అధ్యక్షులు చింతకాయల పుల్లయ్య ముదిరాజ్ తదితర ముదిరాజ్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా పండుగ సాయన్న ముదిరాజ్ 174వ జయంతి

నల్లగొండ-అక్టోబర్ 22 ( మనం న్యూస్) : తెలంగాణ రాబిన్ హుడ్ అమరవీరుడు పండుగ సాయన్న ముదిరాజ్ 174వ జయంతి ఉత్సవాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నందున, నల్లగొండ జిల్లా కలెక్టరేట్ లో జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్, డీఆర్వో దశరథ్ నాయక్, జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ దొరలు, భూస్వాముల ఆగడాలకు వ్యతిరేకంగా బహుజనుల కోసం, అణగారిన బతుకుల బాగు కోసం ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు చేసిన మహనీయుడు పండుగ సాయన్న ముదిరాజ్ అని కొనియాడారు. ముందుగా నల్లగొండ జిల్లా ముదిరాజ్ సంఘం మరియు జిల్లా ముదిరాజ్ ఉద్యోగుల ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ఎదురుగా ఉన్న మున్సిపల్ పార్కు వద్ద పండుగ సాయన్న ముదిరాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడి నుంచి పెద్ద సంఖ్యలో ముదిరాజ్



లు కలెక్టరేట్ కు చేరుకొని అధికారికంగా నిర్వహించిన జయంతి సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు నల్ల సోమలన్న ముదిరాజ్ మాట్లాడుతూ, ముదిరాజుల ఆశాజ్యోతి అయిన పండుగ సాయన్న జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని, ఇందుకు సహకరించిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, పశుసంవర్ధక మరియు క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరికి నల్లగొండ జిల్లా ముదిరాజ్ సంఘం పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగి, అత్యంత పేదరికంలో ఉన్న ముదిరాజులను బీసీ-డి నుంచి బీసీ-ఏ గ్రూపులోకి మార్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జయంతి ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు కేశబోయిన శంకర్ ముదిరాజ్, అసోసియేట్ అధ్యక్షులు లోకనబోయిన రమణ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి బొల్లా వెంకట్ ముదిరాజ్, జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ కనుకు వెంకటనారాయణ ముదిరాజ్, జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు చక్రహరి రామరాజు, ప్రధాన కార్యదర్శి దుదుకు లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు పిట్టల శ్రీనివాస్, జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు వెలుగు రవి ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి పాముల అశోక్ ముదిరాజ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు, ఉద్యోగుల విభాగం జిల్లా అధ్యక్షులు చింతకాయల పుల్లయ్య ముదిరాజ్ తదితర ముదిరాజ్ నాయకులు పాల్గొన్నారు.

# సాయిసన్నిధిలో గరికిపాటి నరసింహారావు ప్రవచనామృతం

**‘యోగ సమాధి’పై ఆధ్యాత్మిక ప్రవచనం.. భక్తులకు జ్ఞానామృతం**



చింతపల్లి మండలం అక్టోబర్ 22(మనం న్యూస్) : శరన్నవరాత్రి ఉత్సవాలు, షిరిడీ సాయినాథుని 108వ పుణ్యతిథి మహోత్సవాలను పురస్కరించుకుని శ్రీ సాయిసన్నిధిలో గురువారం ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసింది. ఈ సందర్భంగా మహా సహస్రావధాని, పద్మశ్రీ పురస్కార గ్రహీత డాక్టర్ గరికిపాటి నరసింహారావు భక్తులకు ‘యోగ సమాధి’ అనే అంశంపై అద్భుతమైన ప్రవచనామృతాన్ని అందించారు. గురువారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు సాగిన ఈ ప్రవచన కార్యక్రమానికి భక్తులు ఆసక్తిగా హాజరై ఆధ్యాత్మిక సందేశాలను ఆలకించారు. జగద్గురు ఆదిశంకరాచార్యులు రచించిన ‘నిరంజనాష్టకం’ ఆధారంగా గరికిపాటి నరసింహారావు చేసిన ప్రవచనం ఆద్యంతం ఆధ్యాత్మిక చింతనతో కొనసాగింది. మనిషి జీవితంలో భక్తి, ఆత్మజ్ఞానం, మనోనిగ్రహం, నిష్కల్మషమైన ఆలోచనలకు ఉన్న ప్రాధాన్యతను ఆయన వివరించారు. మనసును పరమాత్మకు సమర్పించుకుని, స్వచ్ఛమైన హృదయంతో భగవంతుని సేవలో లీనమవడమే నిరంజన మార్గంలోని అంతరార్థమని ఉపదేశించారు.

### భక్తితోనే మనశ్శాంతి

మానవుడు తన మనసును అదుపులో ఉంచుకుని, చెడు ఆలోచనలకు దూరంగా ఉంటూ, భగవంతునిపై విశ్వాసంతో జీవించాలని గరికిపాటి సూచించారు. ఆధ్యాత్మికత అంటే కేవలం పూజలు, పునస్కారాలకే పరిమితం కాకుండా మన ఆలోచనలు, ప్రవర్తన, జీవన విధానంలోనూ పవిత్రతను పాటించడమని వివరించారు. మనస్సును నిష్కల్మషంగా మార్చుకుని భగవంతుని స్మరణలో లీనమవడం ద్వారా అంతరంగ శాంతిని పొందవచ్చని తెలిపారు.

### కలియుగంలో సద్గురువు మహిమ

వివిధ యుగాల్లో పరమాత్ముడు వివిధ రూపాల్లో అవతరించి భక్తులకు మార్గదర్శనం చేశారని పేర్కొంటూ, కలియుగంలో షిరిడీ సాయినాథుని వంటి సద్గురువుల బోధనలు మానవాళికి ఆధ్యాత్మిక మార్గాన్ని చూపుతున్నాయని వివరించారు. సద్గురువుల సందేశాలను ఆచరణలో పెట్టడం ద్వారా మనిషి తన జీవితాన్ని సార్థకం చేసుకోవచ్చని తెలిపారు. సర్వాంతర్యామి అయిన భగవంతుడిని భక్తిశ్రద్ధలతో స్మరించుకోవడం, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనడం, హోమాలు, యజ్ఞయాగాదులు నిర్వహించే పవిత్ర క్షేత్రాలను సందర్శించడం ద్వారా భక్తులు ఆధ్యాత్మిక చింతనను పెంపొందించుకోవచ్చని వివరించారు. శ్రీ సాయిసన్నిధి వంటి పుణ్యక్షేత్రాల్లో జరిగే ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తుల్లో భగవంతునిపై విశ్వాసాన్ని బలపరుస్తాయని పేర్కొన్నారు.



### కర్తవ్య నిర్వహణతో పాటు దైవస్మరణ

మనిషి జీవితంలో క్రమశిక్షణ, నైతిక విలువలు, బాధ్యతాయుతమైన ప్రవర్తన ఎంతో ముఖ్యమని గరికిపాటి నరసింహారావు ఉద్బోధించారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, కుటుంబం పట్ల, సమాజం పట్ల తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తూనే భగవంతుని స్మరించుకోవచ్చని తెలిపారు. దైనందిన జీవితంలో కర్తవ్యాలను నిర్వర్తించడం, మనసులో దైవచింతనను నిలుపుకోవడం రెండూ పరస్పర విరుద్ధమైనవి కావని, భక్తి అనేది జీవన విధానంలో భాగం కావాలని సూచించారు. యోగ సమాధి, నిరంజన తత్వం, ఆత్మజ్ఞానం వంటి ఆధ్యాత్మిక అంశాలను సరళమైన వివరణలతో భక్తులకు అర్థమయ్యేలా వివరించిన ఆయన ప్రవచనం భక్తులను ఆలోచింపజేసింది. శరన్నవరాత్రి, సాయినాథుని 108వ పుణ్యతిథి మహోత్సవాల సందర్భంగా నిర్వహించిన ఈ ప్రవచన కార్యక్రమం సాయిసన్నిధిలో ఆధ్యాత్మిక శోభను మరింత పెంచింది. భక్తి మార్గంలో పయనిస్తూ, చెడు వ్యసనాలను విడనాడి, సద్గురువుల బోధనలను ఆచరణలో పెట్టి, మనస్సును పవిత్రంగా ఉంచుకోవాలనే సందేశంతో గరికిపాటి నరసింహారావు ప్రవచనం ముగిసింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ పూజారులు భక్తులు తదితరులు పాల్గొనడం జరిగింది.